ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్- 2047 స్వప్న సాకారానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు వెతుక్కునే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించేవారిగా, ఆవిష్కర్తలుగా ఎదగాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.
2. ఖమ్మం జిల్లాలో 300 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మి స్తున్న ప్రైవేట్ ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ , సీడ్ గార్డెన్ విస్తరణపై గోద్రెజ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు.
3. **53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ధాన్యం సేకరించడంలో విఫలమైందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు.**
4. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.

**SHIV PRATAP SHUKLA:**

వికసిత్ భారత్- 2047 స్వప్న సాకారానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు వెతుక్కునే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించేవారిగా, ఆవిష్కర్తలుగా ఎదగాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 6వ గ్రాడ్యుయేషన్ డే వేడుకకు ఈరోజు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా

గవర్నర్ మాట్లాడుతూ... సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశోధనలకు హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా మారిందని, యువతకు ఇక్కడ అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, 'నషా ముక్త్ భారత్' రాయబారులుగా మారి ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవనశైలిని ప్రోత్సహించాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

Desk

**GODREJ GROUP MET:**

గోద్రెజ్ గ్రూప్ ప్రతినిధులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ఒక నివేదికను సమర్పించారు. ఖమ్మం జిల్లాలో 300 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న మొట్టమొదటి ప్రైవేట్ ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం గుబ్బగుర్తిలో ప్రభుత్వం ఇప్పటికే 113.5 ఎకరాలను కేటాయించగా, సీడ్ గార్డెన్ కోసం అదనంగా మరో 40 ఎకరాలను కేటాయించాలని కంపెనీ ప్రతినిధులు కోరారు. అలాగే, ప్రాసెసింగ్ మిల్‌కు వెళ్లే రహదారిని విస్తరించాలన్న వారి విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఆ రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని TGIIC ని ఆదేశించారు.

**DESK**

**INVESTMENTS:**

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మధ్య వ్యాపారం, పెట్టుబడులు, పట్టణాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించారు. మూసీ నది పునరుజ్జీవనం, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల్లో కెనడా పెట్టుబడుల అవకాశాలను పరిశీలించారు. కెనడాకు చెందిన ఫిరాన్ టెక్నాలజీస్, సీఐబీసీ, సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు.

హైదరాబాద్‌లో కెనడా వర్సిటీల మల్టీ-యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటు కు రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు చేశారు.

DESK

**భట్టి విక్రమార్క**

సింగరేణికి తాడిచర్ల- 2 బొగ్గు బ్లాక్ కేటాయింపుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను మరుగునపరిచి తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. 2013లోనే యూపీఏ ప్రభుత్వం ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిందని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలకే ఇవ్వాలనే నిబంధన ఉన్నప్పటికీ, అప్పటి నుండి ఇప్పటి వరకు దీనిని పెండింగ్‌లో పెట్టారని ఆరోపించారు. ఈ బ్లాక్ ద్వారా 340 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు, 40 ఏళ్ల పాటు సింగరేణికి భరోసా లభిస్తుందని , భూపాలపల్లి ప్రాంతం సామాజికం గా, ఆర్థికంగా వృద్ధి చెందుతుందని తెలిపారు . తాడిచర్ల- 2 ఇచ్చినందుకు ప్రధాన మంత్రికి ధన్యవాదాలు తెలుపుతూనే, సింగరేణి బలోపేతం కోసం మిగిలిన బొగ్గు బ్లాకులను కూడా సంస్థకే కేటాయించాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

పిటిసి, హైదరాబాద్

**పొంగులేటి**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు వనపర్తి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయలతో వెంకటేశ్వర స్వామి ఆలయం , 10 కోట్ల రూపాయలతో వనపర్తి రాజమహల్ పునరుద్ధరణ పనులను ప్రారంభించా రు. అలాగే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...

**బైట్ ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పిటిసి, వనపర్తి

**KISHAN REDDY**

కేంద్ర ప్రభుత్వం 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఆమోదం తెలిపినప్పటికీ , తెలంగాణ ప్రభుత్వం ధాన్యం సేకరించడంలో విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. ధాన్యం సేకరణ ఖర్చులన్నింటినీ కేంద్రమే భరిస్తుందని , 2025-26 సంవత్సరానికి గాను NCDC ద్వారా కేటాయించిన 37 వేల కోట్ల రూపాయలలో ఇప్పటికే 22 వేల 700 కోట్లను అందించిందని పేర్కొన్నారు. గన్నీ బ్యాగులు , గోదాములు, రైస్ మిల్లులు వంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల వివిధ సీజన్లలో FCI కి బియ్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిందని ఆరోపించారు. అంతేకాకుండా , రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం సరఫరా పథకానికి కేంద్రమే 70 శాతం నిధులు సమకూరుస్తోందని తెలిపారు. స్థానికంగా ఉన్న లోపాలను సరిదిద్దకుండా బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు రాజకీయం చేస్తూ కేంద్రంపై నెపం వెస్తున్నాయని మండిపడ్డారు. రైతులకు ఉపశమనం కలిగించాలని కోరుతూ తెలంగాణ బీజేపీ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఒక వినతిపత్రాన్ని కూడా సమర్పించిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

DESK

**మంత్రి సీతక్క**

గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని ఆర్సీ కన్వెన్షన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... 16వ ఆర్థిక సంఘం నిబంధనలు , గ్రామ పంచాయతీల నిర్వహణ , గ్రామాభివృద్ధి ప్రణాళికలు , వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ విధానాలు , ఇంకుడు గుంతలు , నీటి సంరక్షణ చర్యలు వంటి అంశాలపై సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అందించినట్లు తెలిపారు.

పిటిసి, మహబూబాబాద్

**HARISH RAO:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న ఆరోపణలను మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు. తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించిన హరీష్ రావు... తనకు మూడు నెలల పాటు నీటిపారుదల శాఖ బాధ్యతలను అప్పగిస్తే , నీరు అందించి చూపిస్తానని , అలా చేయలేకపోతే రాజకీయాల నుండి తప్పుకుంటానని స్పష్టం చేశారు. సమ్మక్క బ్యారేజ్ వద్ద భారీగా వరద వస్తున్నప్పటికీ నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రశ్నించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే రాజకీయ నిర్లక్ష్యానికి పాల్పడుతోందని ఆరోపించారు.

DESK

**MP LADS:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ ఈరోజు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాగజ్‌నగర్ లో విద్యార్థులు , నిరుద్యోగుల కోసం సొంత ఎంపీ లాడ్స్ నిధుల నుండి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే కొత్త సరసాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ తో కలిసి ప్రారంభించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**MAHESH B. GITHE:**

వర్షాకాలంలో వరదలు, ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను ఆదుకోవడానికి డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( DRF) బృందం సి ద్ధంగా ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. వేములవాడ , నాంపెల్లి గ్రామ చెరువు వద్ద ఈ బృందానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా రెస్క్యూ బోటులో ప్రయాణించి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. 12 మంది సభ్యుల ఈ బృందం వద్ద రెస్క్యూ బోటు ,

మెడికల్ స్ట్రెచర్ , లైఫ్ జాకెట్లు , వుడ్ కట్టర్ వంటి ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

పిటిసి, సిరిసిల్ల

**ZOONOSIS DAY**:

నల్గొండ జిల్లా పశువైద్యశాలలో జూనోసిస్ డే వేడకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జంతువుల నుండి మనుషులకు సంక్రమించే రేబిస్ వంటి వ్యాధుల పట్ల ప్రజల కు అవగాహన ఉండాల న్నారు. జంతువుల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, రేబిస్ నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు.

పిటిసి, నల్గొండ

**BHARAT ABHIYAN:**

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్ ' అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ... మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులు యువతనే లక్ష్యంగా చేసుకుంటున్నారని , దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రజల సమష్టి కృషి , చట్టాన్ని అమలు చేసే సంస్థల సమన్వయం ఎంతో కీలకమని చెప్పారు. పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, ప్రొఫెసర్ లింబాద్రి పాల్గొన్నారు.

DESK/PIB



**GODREJ GROUP MET:** Godrej Group representatives met Telangana Chief Minister Revanth Reddy to submit a report on oil palm cultivation expansion. The meeting focused on the upcoming launch of Telangana's first private integrated oil palm complex in Khammam district, being built with an investment of ₹300 crore and expected to employ over 700 people. While the government has already

allotted 113.5 acres in Gubbagurthi for this project, the company requested an additional 40 acres for a seed garden. Responding to their request to widen the approach road to the processing mill, the Chief Minister directed TGIIC to undertake the road expansion. Desk/Hyderabad 9

**DEVENDER REDDY :** Villagers led by former Deputy Speaker M. Padma Devender Reddy and Gajwel constituency in-charge Onteru Pratap Reddy submitted a memorandum to Medak Collector Pratima Singh, demanding the immediate closure and relocation of MS Agarwal Foundries Private Limited in Manoharabad. They alleged that the company causes severe air and water pollution, damaging public health, agriculture,and groundwater, while condemning its expansion plans and recent public hearing as undemocratic. Medak 7

**BHARAT ABHIYAN :** The Central Bureau of Communication organized an outreach programme on Nasha Mukt Bharat Abhiyan at Dr. B.R. Ambedkar College in Hyderabad. Speaking at the event, Telangana EAGLE Force Inspector P. Srinivasa Rao emphasized that collective public action and coordinated law enforcement are vital to making India drug-free, noting that traffickers heavily target the youth. PIB & CBC Additional Director General Shruti Patil and college CEO Prof. Limbadri also stressed the importance of widespread awareness, enforcement, and rehabilitation to combat substance abuse and protect the future of students, urging them to stay vigilant against addiction and cyber fraud. Desk/PIB9

**PONGULETI :** Telangana Revenue Minister Ponguleti Srinivas Reddy, along with ministers Jupally Krishna Rao, Vakiti Srihari, and MLA Tudi Megha Reddy, launched development works worth ₹13 crore and distributed Indiramma housing sanction letters in Wanaparthy. He directed officials to resolve Sada Binama issues via the Bhubharathi portal and ensure hassle-free material transport for housing beneficiaries, highlighting the government's job creation milestones. Wanaparthy6



**KISHAN REDDY:** Union Minister G. Kishan Reddy criticized the Telangana government for failing to procure paddy despite the Centre approving the collection of 53 lakh metric tonnes. He stated that the Centre reimburses all procurement expenses and has provided substantial funds through NCDC, including ₹22,700 crore out of ₹37,000 crore for 2025-26. However, due to a lack of basic infrastructure like gunny bags, godowns, and efficient rice mills, the state significantly lagged in delivering rice to the FCI across multiple seasons.

Furthermore, the Centre funds 70% of the state's fine rice supply scheme. Accusing both BRS and Congress of playing politics and blaming the Centre instead of fixing local mismanagement, Reddy noted that a Telangana BJP delegation also submitted a memorandum to Union Minister Prahlad Joshi seeking relief for farmers. Desk 12

**SHIV PRATAP SHUKLA:** Telangana Governor Shiv Pratap Shukla attended the 6th Graduation Day Ceremony of CBIT, Hyderabad, as the Chief Guest. Addressing the graduating class of 2026, he urged engineering graduates to become job creators, innovators, and entrepreneurs rather than job seekers, contributing actively to the vision of Viksit Bharat-2047. Highlighting Hyderabad's status as a global technology and innovation hub, he emphasized the importance of blending knowledge with ethical values. Additionally, the Governor called upon the youth to stay away from drugs and serve as ambassadors for a "Nasha Mukt Bharat" while leading a responsible lifestyle. Desk 9

**KTR:** KTR stated that the World Bank's validation of Telangana's economic transformation is global recognition of KCR's vision. Within a decade, Telangana scripted a massive growth story, entering India's World Bank Upper-Middle Income category states with a per capita income of $5,407. He credited this success to visionary leadership and bold reforms like TS-iPASS, the Kaleshwaram Project, Mission Kakatiya, and Rythu Bandhu. Highlighting KCR's role as a reformer, performer, and transformer who rewrote the state's destiny, KTR urged CM Revanth Reddy to stop portraying Telangana as a bankrupt state merely to justify his own broken promises. Desk 9



**PM:** Prime Minister Narendra Modi concluded his productive three-day State Visit to Indonesia and departed for Melbourne. In a special gesture, Indonesian President Prabowo Subianto saw him off at the airport. Earlier, both leaders visited the 9th-century Prambanan Temple complex in Yogyakarta, a UNESCO World Heritage site, where the Prime Minister offered prayers at the Shiva temple. They reviewed ongoing conservation efforts supported by India-Indonesia cooperation. President Prabowo thanked India for its restoration support, describing the temple as a symbol of civilizational bonds, while Prime Minister Modi called the visit deeply spiritual, emphasizing that their shared cultural legacy strengthens people-to-people ties. NSD 10